రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

-మరొకరికి గాయాలు

మృతిచెందిన పోలయ్య

తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్‌లో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. టుటౌన్ ఎస్ఐ మహేష్ అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పెళ్ళకూరు మండలం టెంకాయతోపు గ్రామానికి చెందిన మల్లెయ్య కుమారుడు పోలయ్య(19) తన మిత్రునితో కలసి గురువారం ద్విచక్రవాహనంపై శ్రీకాళహస్తి నుంచి కెవిబిపురంలో ఉన్న తన అక్క వాళ్ళ ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో పోలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి తొట్టంబేడు మండలం శ్రీకృష్ణాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ కుమారుడు నాగరాజు తీవ్రగాయాలకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన నాగరాజును ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తిరుపతిరూయాకు తరలించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గూడూరు న్యాయస్థానం సంచలన తీర్పు

హత్యకేసులో 9 మంది నిందితులకు జీవిత ఖైదు

ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా గూడూరు కోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఓ హత్య కేసులో 9 మందికి జీవిత ఖైదు అంటే యావజ్జీవకారాగార శిక్ష విధించింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరు మండలం వెలిచర్లలో 2013లో కొవూరు రామయ్య అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి వెందోటి మహేష్, కలిబేటి రామకృష్ణ, గంటా సుధాకర్, శీలమ్ రాఘవులు, ఏదేట్టి సుదీర్, కలిబేటి రామయ్య, కలిబేటి రవి, పెద్దెయిటి విజయ్ కుమార్, శీలమ్ కిరణ్ కుమార్‌లు 9 మంది ముద్దాయిలకు ఒక్కొక్కరికి రూ. 10 వేల జరిమానాతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితులందరూ అల్లూరుకు చెందిన వారే. ఒకే సారి 9 మందికి జీవిత ఖైదు విధించడం ఇదే తొలిసారిగా తెలుస్తోంది.

సచివాలయ వ్యవస్థతో

అనేక సమస్యలు పరిష్కారం

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మెగా చెక్కును అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్తూరు, అనంతపురం ఎంపీలు రెడ్డెప్ప,తలారి రంగయ్యలు

సదుం, జనవరి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం నాలుగో రోజు ఆయన మండలంలోని యర్రాతివారిపల్లె, సదుం, తాటిగుంటపాలెం,కంభంవారిపల్లె పంచాయతీలలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పుట్టవారిపల్లె, బట్టువారిపల్లెల్లో అంగన్‌వాడీ కేంద్రాలు,సదుం,కంభంవారిపల్లె గాండ్లపల్లెల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల్లో పల్లెబాట కార్యక్రమం పూర్తయిందని, ప్రజలందరిని కలిసివారి సమస్యలు పరిష్కరించడంచాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉన్నా, తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. త్వరలో పుంగనూరు, తంబళ్లపల్లెలో నిర్మాణంలో ఉన్న మూడు ప్రాజెక్టులు పూర్తయితే సీఎం సొంత నియోజకవర్గం నుంచి మనకు నీరు అందుతుందన్నారు. సచివాలయాల వంటి గొప్ప ఆలోచన సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కె.కురవపల్లెకు చెందిన 17 మంది మంత్రి సమక్షంలో వైకాపాలో చేరారు. సదుంలో జరిగిన కార్యక్రమంలో రూ.5కోట్లకు పైగా బ్యాంకు లింకేజి చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. భట్టువారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీలలో పిల్లలకు చేతులు పరిశుభ్రతపై అపోలో హాస్పిటల్స్ ఏర్పాటుచేసిన కిట్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమాల్లో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య,తితిదే బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప,వైస్ఎంపీపీ ధనంజయరెడ్డి,జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంఆర్ఓరెడ్డి, పుంగనూరు వైకాపా ఇన్‌చార్జి జింకా వెంకటాచలపతి, సరస్వతమ్మ,ఆయాగ్రామాల సర్పంచిలు కళావతమ్మ,ఉషారాణి, ఎల్లప్ప,దీప, ఎంపీటీసీలు శ్రీలత, ఆనంద, విజయలక్ష్మి,కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,ఎంపీడీఓ వరప్రసాద్, ఏపీడీ శ్రీనివాసులు,సీడీపీఓ నాగశైలజ, ఏపీఓ శివశంకర్,తహశీల్దారు చంద్రశేఖర్,ఎంఈఓ శ్రీరాములు,డాక్టర్ చరణ్,ఏవో మాధవి,చౌడేపల్లె,సదుం ప్రభుత్వ వైద్యశాలల అధ్యక్షులు కల్యాణ్‌భరత్,కృష్ణారెడ్డి,చౌడేపల్లె, సోమల,పులిచెర్ల వైకాపా నాయకులు అంజిబాబు, నరసింహయాదవ్, ఈశ్వరయ్య,అమాసమోహన్, నాగేశ్వరరావు,సురేంద్రరెడ్డి, వైకాపా నాయకులు ధశేఖరరెడ్డి,భాస్కరరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,అన్నారెడ్డి, దామోదర,గౌరీకుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గణేష్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,సంఘమిత్రలు, పెద్దఎత్తున మహిళలు,ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం పెంపునకు కార్యాచరణ

ఎకో టూరిజం అభివృద్ధికి నగర వనాలు ఏర్పాటు : కలెక్టర్

చిత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త:

జిల్లాలో పచ్చదనం పెంపుకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలోని సమావేశభవనంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ, నిర్వహణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డితో కలిసి జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎకో టూరిజం అవకాశం వున్నచోట్ల నగర వనాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే విద్యుత్ లైన్లతో జిల్లాలో ఎక్కడ ఏనుగులు మృతి చెందకుండా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏనుగుల దాడితో పంట, ప్రాణ నష్టం జరుగకుండా అటవీశాఖ అధికారులు చూడాలన్నారు. జిల్లాలో పలమనేరు, కుప్పం, పుంగనూరుల్లో ఏనుగుల దాడుల వల్ల ఎక్కువ పంట నష్టం జరుగుతుందన్నారు. సమావేశంలో సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ సోమశేఖర్, ఆర్డీఓ డాక్టర్ రేణుక, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఎపిఎస్‌పిడిసిఎల్, ఆర్‌అండ్‌బి డివ్యూటీ ఇఇలు శేషాద్రిరెడ్డి, చలపతిలు, జిల్లా టూరిజం ఆఫీసర్ రూపేంద్రనాథ్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూభాగాల్లో వైల్డ్ లైఫ్ ఆంక్షలు సడలింపు జరిగేనా?

వాకాడు, జనవరి 12, ప్రభాతవార్త

వాకాడు మండల పరిధిలోని నాలుగు పంచాయితీ పరిధిలోని గ్రామాలు వైల్డ్ లైఫ్ ఆంక్షలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆంక్షల వలన అక్కడ నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు లేవు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా ఆంక్షలు సడలింపుకు ఎవరు సరైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నేటి ఆధునిక కాలములోను, ఎర్ర బస్సు, విద్యుత్ వెలుగులు సౌకర్యం లేక అక్కడ ప్రజానీకం పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఆ ప్రాంతాల్లో ఎక్కడ వన్య ప్రాణులు కనబడుతున్న దాఖలాలు లేనప్పటికీ, ఆ ప్రాణులకి ఇస్తున్న ప్రాధాన్యత మనుషులకు లేక పోవడం విచారకరం. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం మన పాలెం సచివాలయంలో తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయా ప్రాంతాల జనాంగం దశాబ్దాలు నాటి చట్టాల వలన నాలుగు పంచాయితీల ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉంది. నాడు విదేశీయులు వ్యాపార సౌకర్యార్థం, లైట్ హౌస్‌ను ఏర్పాటు చేశారు. సముద్ర మార్గము గుండా వ్యాపారాలు చేశారు. కానీ నేడు లేని ఆంక్షలు నేడు ఉండడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గత చరిత్ర ఏమో ఎంతో గణం, నాడు ప్రజా జీవనం దుర్భరంగా ఉందన్నారు. ప్రజా ఉపకరణ పనులకు అనుమతులు ఇవ్వాలి. త్రాగు, సాగు రహదారులు, విద్యుత్ శక్తి ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి. ఈ ప్రాంతంలో ఎటువైపు చూసినా వన్యప్రాణులు కనపడవు అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా నివేదికలు పంపాలని కోరారు. మాజీ ఎంపిపి, దువ్వూరు మదుసూధన్ రెడ్డి, వాకాడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డిలు స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా అన్ని శాఖల ఉన్నత అధికారులతో పాటు, వాకాడు ఎంపిడిఓ గోపినాథ్,

భూభాగాల్లో వైల్డ్ లైఫ్ ఆంక్షలపై చర్చిస్తున్న దృశ్యం

వాకాడు ఇన్చార్జి తహశీల్దార్ సారంగపాణి, వాకాడు వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, పూడి రాయి దురువు ఉప సర్పంచ్ వెంకటరత్నం, ఏఎంసి చైర్మన్ వాకాటి నాగభూషణమ్మ, సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ నాగరాజు, మాజీ ఎంపిపి దువ్వూరు మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా

ఎఎంసి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి

నాయుడుపేట, జనవరి 12 ప్రభాతవార్త

నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పరిధిలో అభివృద్ధి చేస్తానని ఎఎంసి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డితో పాటు నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకవర్గాల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. తనకు పదవి లభించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నమ్మకాన్ని వమ్ము చేయనని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైతే తన సొంత నిధులైనా వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. రైతులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను కలవవచ్చని ఆయన తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేశారని ఆయన గుర్తు చేశారు.

రైతుల అభ్యున్నతికి కృషి

ప్రమాణ స్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డితో పాటు నూతన పాలకవర్గాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు కిలివేటి సంజీవయ్య అభినందించారు. ఈ ప్రాంత రైతుల అభ్యున్నతి కోసం నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సొంతూరుకు నారావారి కుటుంబం

చంద్రబాబు, లోకేష్ దంపతుల రాకతో సందడి

చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:

సంక్రాంతి సంబరాలకు నారావారి కుటుంబం గురువారం సొంతూరు నారావారి పల్లికి చేరుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి హోదాలో అనేక పర్యాయాలు సొంతూరుకు వచ్చిన చంద్రబాబు గత కొన్నేళ్ళుగా ఇక్కడికి రావడం లేదు. అయితే ఈ ఏడాది సొంతూరులోనే సంక్రాంతి జరుపుకోవాలని నిర్ణయించుకోవడంతో నారా భువనేశ్వరీ, నారా బ్రాహ్మిణీ ఇతర బంధువులు, కుటుంబ సభ్యులు సాయంత్రానికి చేరుకున్నారు. రాత్రి చంద్రబాబు, లోకేష్ ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని ఆధ్వర్యంలో నారావారి రాకను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. మాజీ మంత్రి అమర్‌నాద్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ శంకర్ యాదవ్, మాజీ జడ్పీటిసి వీరంగారి రమేష్‌రెడ్డి నారావారి పల్లిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సామాన్య భక్తుల

గదుల అద్దె పెరగలేదు!

-రూ.120కోట్లతో కాటేజీల ఆధునీకరణ

-టిటిడిపై దుష్ప్రచారాన్ని నమ్మకండి : :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే 50,100 రూపాయలు గదుల అద్దె పెరగలేదని, 120కోట్ల రూపాయలతో గీజర్లు, ఫర్నీచర్, ఫ్లోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అద్దె గదుల ధరలు పెంచామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, పూర్తి సమాచారం తెలుసుకోకుండా మాట్లాడటం బాధాకరమని ఇఓ అన్నారు. తిరుమలలో గదుల అద్దె పెంచారని విమర్శలు వస్తుండటం, రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి , జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్‌తోకలసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలో 7,500 గదులు ఉన్నాయని, వీటిలో సామాన్య భక్తులు బసచేసే కాటేజీల గదుల అద్దె 50,100 రూపాయలు గత40 సంవత్సరాలుగాఅలాగే ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 116 కోట్ల రూపాయలతో గదులు ఆధునీకరణ చేశామన్నారు.పెరిగిన అద్దె ధరల వల్ల టిటిడికి ఆదాయం నామమాత్రమే. టిటిడిపై చేస్తున్న విమర్శలనూ ఆయన ఖండించారు. టిటిడిపై విమర్శలు చేసేవారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం మీడియాప్రతినిధులను వెంటబెట్టుకుని ఆధునీకరించిన నారాయణగిరి, స్పెషల్‌టైప్, వివిఆర్‌హెచ్, స్పెషల్‌టైప్ విశ్రాంతి గదులను అక్కడి సౌకర్యాల గురించి వివరించారు. తిరుమల,తిరుపతిలో టిటిడి చేపట్టిన సౌకర్యాలు, చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఇఓ ధర్మారెడ్డి వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఇఓలు హరీంధ్రనాథ్, భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు
12/1/2023



- తిరుపతి 30 డిగ్రీలు
- చిత్తూరు 31 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 31 డిగ్రీలు
- గూడూరు 31 డిగ్రీలు

బంగారం ధరలు
12/1/2023

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 236
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,712

కోడిగ్రుడ్డు ధరలు
12/1/2023

కోడిగ్రుడ్డు :రూ.6.00
1 డజను: రూ.72.00

స్టాంప్‌లను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వరరెడ్డి

తిరుపతిరూరల్, జనవరి12 ప్రభాతవార్త:

స్టాంప్ పేపర్లను అధిక రేట్లకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరెడ్డి తెలిపారు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి ఆదేశాల మేరకు గురువారం తిరుపతి,చిత్తూరు జిల్లాలలో స్టాంప్ వెండర్స్‌పై ఆకస్మిక తనిఖీలు చేసారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీల దగ్గర స్టాంప్ వెండర్స్ అధిక ధరలకు స్టాంప్‌లు విక్రయిస్తున్నట్లు డెకాయ్ ఆపరేషన్ ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ దాడులు కుప్పం, నాయుడుపేట, శ్రీకాళహస్తి, తిరుపతి అర్బన్, తిరుపతిరూరల్ పరిధిలో నిర్వహించారు. మొత్తం 23మంది స్టాంప్ వెండర్స్‌ను అధిక ధలకు స్టాంప్‌లను విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు వెంకట రవి, మల్లిఖార్జునరావు, నాగ సురేష్, చెన్నారెడ్డి, విజయకుమార్, ధనంజయ, రామకృష్ణ నాయక్, రామ్మోహన్, జయరామిరెడ్డి, రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

గురు దక్షిణామూర్తికి విశేష పూజలు: షోడషాభిషేకాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన

భక్తి భావంతో పరవశించిన భక్తులు

గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కకూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ ఐఎఎస్ అధికారులు

తడ, జనవరి 12 ప్రభాతవార్త

తడకు సమీపంలోని శ్రీసిటీలో గురువారం 2022 బ్యాచ్‌కు చెందిన 20 మంది ట్రైనీ ఐఎఎస్ అధికారులు సందర్శించారు. భారత్ దర్శన్ స్టడీ టూర్‌లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్‌కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు. ప్రపంచ శ్రేణి మౌలిక వసతులు, ప్రత్యేకతలతో పాటు దేశంలోని భారీ పారిశ్రామిక పార్కులలో ఒకటిగా శ్రీసిటీ ఎలా ఉద్భవించింది, మేకిన్ ఇండియా నినాదం మేరకు అత్యంత వేగంగా ఉద్యోగాల కల్పన, ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఎలా ఊతమందించిందన్న అంశాలను ట్రైనీ ఐఎఎస్‌లకు వివరించారు. శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం అద్భుతమని ట్రైనీ ఐఎఎస్‌ల బృందం లీడర్ చిరంజీవ్ ఆనంద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్రైని ఐఎఎస్‌లే కాకుండా దేశ విదేశాలకు చెందిన అధికారులు, వ్యూహకర్తలు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు తమ అధ్యయనానికి శ్రీసిటిని ఎంచుకోవడం తమకు గర్వకారణమని శ్రీసిటి ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఎఎస్‌లు శ్రీసిటీ పరిసరాలను తిలకించడంతో పాటు భారత్ ఎఫ్ఐహెచ్, ఆల్‌స్టోమ్ పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా శ్రీసిటికి సంబంధించిన వివిధ అంశాలపై ఆరా తీశారు.

వ్యాయామంతోనే ఆరోగ్య జీవితం

- గంగినేని పార్కులు ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త:

ఆరోగ్యకర జీవితంకు వ్యాయామం ఎంతో అవసరమని, నగర ప్రజలకు ఆహ్లాదరక వాతావరణంతో పాటు వ్యాయామం చేసుకోవడానికి అనువుగా ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. గంగినేని చెరువు పార్కులో మున్సిపల్ కార్పొరేషన్ 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఓపెన్ జిమ్, చిన్న పిల్లల ఆట వస్తువులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర

ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడంలో భాగంగా గంగినేని చెరువు పార్కు, గాంధీ విగ్రహం కూడలి, ఎమ్మెస్సార్ సర్కిల్, కట్టమంచి చెరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గంగినేని చెరువు పార్కులో పిల్లలు, పెద్దలు కలిసి వ్యాయామం చేసుకోవడానికి వీలుగా ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల్లో శారీరక వికాసంకు తోడ్పడేలా ఈ పరికరాలను ఏర్పాటు చేశామ న్నారు. అలాగే గంగినేని చెరువులో బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ తదితరులు ఓపెన్ జిమ్‌లో కొంత సేపు వ్యాయామం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చల్లముత్తు, కో-అప్షన్ సభ్యుడు కిరణ్‌కుమార్, ఎంఇ ధనలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతి.. సంప్రదాయాలకు ప్రతీకలు

- చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ - కుప్పంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..

కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త

తెలుగువారి పండగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అని చిత్తూరు ఎమ్మెల్సీ , జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయం వద్ద ఎంపిపి అశ్విని మురుగేష్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్‌ల అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను వైభవంగా సంప్రదాయ రీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడి దయతో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండాయని, ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా భోగిమంటలు, గోపూజ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే సచివాలయ ఉద్యోగినులు రంగురంగుల రంగవల్లులు వేశారు. ఈసందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ ఈ ఉట్టికొట్టే పోటీల్లో గెలిచారు. ఈ సందర్భంగా చిన్నారులు చేపట్టిన నృత్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.చిన్నారులకు బహుమతులు అందించారు. అనంతరం అందరికీ సంక్రాంతి సందర్భంగా సంప్రదాయబద్దమైన భోజనంను, సంక్రాంతి పొంగల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపిడిఓ జానకమ్మ,వైస్ ఎంపిపి షౌకత్ అలీ, కో ఆప్షన్ అతహర్, గుడుపల్లె ఎంపిపి వరలక్ష్మి గోపి, యూత్ అధ్యక్షుడు రవి, కౌన్సిలర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

పెద్దపంజాణి, జనవరి 12 ప్రభాతవార్త

కర్ణాటక మద్యంను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి పోలీసులు తెలిపారు. మండలంలోని చదళ్లవారిపల్లికి చెందిన రాజశేఖర్ (30) అనే వ్యక్తి కర్ణాటక సరిహద్దులోని హెబ్బని గ్రామం నుంచి కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు తరలిస్తూ పట్టుబడ్డాడన్నారు. మద్యాన్ని సీజ్ చేసి నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అర్హులకు పెన్షన్లు మంజూరుకు చర్యలు

పాలసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త:

పంచాయతీ పరిధిలో అర్హులైన వారికి పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ ఉపాధ్యక్షుడు గురుప్రసాద్ డిమాండ్ చేశారు. వనదుర్గాపురం గ్రామ సచివాలయంలో గురువారం సర్పంచ్ నరసింహరాజు, కార్యదర్శి సత్యనారాయణల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ ఉపాధ్యక్షుడు గురుప్రసాద్ మాట్లాడుతూ వనదుర్గాపురం పంచాయతీలో పలుచోట్ల విద్యుత్ దీపాలు లేవని, పంచాయతీ పరిధిలో వైద్య అవగాహన కార్యక్రమం చేపట్టడం లేదని ఫిర్యాదు చేశారు. ఉపాధి ఎపిఓ బాల మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో 70పనులుగుర్తించడంజరిగిందనిసక్రాంతిఅనంతరంపనులు ప్రారంభిస్తామన్నారు. సర్పంచ్ నరసింహరాజు మాట్లాడుతూసమస్యలపైఅర్జీలరూపంలోఇస్తేవాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.

వ్యాపార కేంద్రంగా తిరుమల

- తెలుగుదేశం నాయకుల ధ్వజం

చిత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త: పవిత్ర తిరుమల పుణ్యక్షేత్రంను వ్యాపార కేంద్రంగా మార్చివేశారని జిల్లా తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు గురువారం విలేకరులతో మాట్లాడుతూ అద్దె గదుల ధరలు అమాంతంగా పెంచి సామాన్యులకు స్వామి వారిని దూరం చేశారని ఆరోపించారు. నారాయణగిరిలో 750 రూపాయలు వున్న అద్దె గది మొత్తంను ప్రస్తుతం 1,700 రూపాయలకు పెంచివేశారని ధ్వజమెత్తారు. అలాగే లడ్డూ ధరలనుసైతం పెంచి సామాన్య భక్తులకు స్వామి వారిని దూరం చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో దేశం నాయకులు సప్తగిరిప్రసాద్, కోదండయాదవ్, మేషక్, సురేష్, ధరణిప్రకాష్, శరవణకుమార్‌పాల్గొన్నారు.

స్మశాన వాటిక లేక ఇబ్బందులు

చౌడేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

పంచాయతీ కేంద్రం ఆమినిగుంట దళితవాడకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో 150దళిత కుటుంబాలున్నాయి. తాతలనాటి కాలం నుంచి గ్రామానికి సమీపంలోని నాగలకుంటలో మృతదేహాలను ఖననం చేసేవారమని, అయితే కుంట నీటితో నిండితే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇటీవల గ్రామస్తుడు నలపరెడ్డి కుమారుడు నిరీక్షణ్ మరణిస్తే అతని మృతదేహాన్ని ఖననం చేసేందుకు వీలులేక గట్టుపైనే ఖననం చేశామని కుటుంబ సభ్యులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి ఆమినిగుంట దళితవాడకు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

గుడిపాల, జనవరి 12 ప్రభాతవార్త:

మండలంలోని 197 రామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పొంగలి పెట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్, ఎంపిటిసి శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ టీచర్ కుసుమ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వార్డు సచివాలయాల్లో ఫిర్యాదు పెట్టెలు

- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త:

నగర పరిధిలోని 50 వార్డు సచివాలయాల్లో ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. సెలవు రోజులు, కార్యాలయ పనివేళలు ముగిసిన అనంతరం స్థానిక ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం కోసం ఈ ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం, స్పందన కార్యక్రమం నిర్వహణ, పౌరసేవలు, మోడల్ సచివాలయాలు తదితర అంశాలపై గురువారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వార్డు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగర పాలకసంస్థ పరిధిలో బిఎల్ఓలు ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానంను వంద శాతం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి వార్డు సచివాలయంలో సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల నుండి ఎదైనా సమస్యలు వస్తే స్వీకరించి పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిధిలోని 9, 10 డివిజన్ల సచివాలయాలను మోడల్ సచివాలయాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అలాగే వార్డు కార్యదర్శులకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్‌గోవర్ధన్,మేనేజర్ఉమా మహేశ్వర్‌రెడ్డి, మెప్మా సిఎంఓ గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

అమరావతి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం

కుప్పంరూరల్, జనవరి 12 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి కాలనీలో ప్రజలు తాగేందుకు నీళ్లులేక తీవ్ర అవస్థలు పడుతున్న విషయం విదితమే. కాలనీ ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్లు అవుతున్నా మంచినీరు సరిగ్గా అందక ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈవిషయాన్ని కాలనీవా సులు మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్ ఎస్‌డి హఫీజ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి తన వార్డు పరిధిలో లేకున్నా జెసిబి సాయంతో ప్రతి నాలుగు రోడ్ల కూడలిలో పైపులైన్లు, కొళాయిలు వేయించి నాలుగు రోజుల్లోనే నీటి సమస్యను పరిష్కరించారు. స్థానిక ప్రజలు వైస్‌ఛైర్మన్ హఫీజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి పనులు తనిఖీ

యాదమరి, జనవరి 12 ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం ఉపాధి ఎపిడి సుబ్రమణ్యం తనిఖీ చేశారు. యాదమరి మండలం దసరాపల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫీడర్ ఛానెల్ పనులను ఆయన ఆకస్మికంగాతనిఖీచేశారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను ముమ్మరంగా చేపట్టాలని, కూలీలు ఎవ్వరు పనులు లేదు అని చెప్పకూడదని స్పష్టం చేశారు. ఉపాధి సిబ్బంది రమ్య పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

రూల్స్‌అతిక్రమిస్తే చర్యలు తప్పవు

రొంపిచెర్ల, జనవరి 12 ప్రభాతవార్త

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది రూల్స్‌అతిక్రమిస్తే చర్యలు తప్పవని చిత్తూరు డిపో మద్యం డిపో సబ్‌ఇన్స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల రొంపిచెర్ల మండలంలోని వివిధ మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. ఆయా షాపులలోని స్టాకును సిబ్బంది సహాయంతో రికార్డుల ప్రకారం సరి చూసుకున్నారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ లోకనాధంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు

-పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు

ఐరాల, జనవరి 12 ప్రభాతవార్త: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం అందిస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. గురువారం మండలంలోని చినకాంపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని చినకాంపల్లె గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే బాబు గడప గడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంను నిర వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతం మోహన్, ఎంపీడీఓ నిర్మలాదేవి,తహశీల్దార్ సుశీల, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, కాణిపాకం ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నిత్య, నాయకులు చిన్నారెడ్డి, సర్పంచ్‌లు నరసింహారెడ్డి, మనోరంజని, కెఎస్.శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ అద్దె గదుల ధర పెంపుపై బిజెపీ నిరసన

కాణిపాకం, జనవరి 12 ప్రభాతవార్త:

ప్రఖ్యాత ధార్మికక్షేత్రం తిరుమలలో అద్దె గదుల ధరను అమాంతం పెంచడంపై బిజెపీ నాయకులు గురువారం కాణిపాకంలో నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల టీటీడీ అతిథి గృహాల అద్దె ధరలను భారీగా పెంచుతూ పాలకమండలి నిర్ణయించిన విషయం విధితమే. పెంచిన అద్దె గదుల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని మండల బిజెపీ అధ్యక్షుడు ఎం.కుమార్ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక పాత సంతగేటు వద్ద ప్లేకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల్లో అన్యమతస్థులు అధికారులుగా, పాలకమండలి సభ్యులుగా వుంటూ హిందువుల అణచివేతకు, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పెంచిన అద్దె గదుల ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో బిజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్, మండల ఉపాధ్యక్షుడు పరదేశి, ప్రధాన కార్యదర్శి కెవి.రమణ, లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

డ్వామా పీడీచే సచివాలయాల తనిఖీ

తవణంపల్లె, జనవరి 12 ప్రభాతవార్త:

జిల్లా డ్వామా పీడీ గంగాభవాని గురువారం మండలంలోని గ్రామ సచివాలయాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మండలంలోని పట్నం, పుణ్యసముద్రం గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయంలోని సిబ్బంది హాజరుపట్టిని పరిశీలించారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలు గురించి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధి హామీపథకం ఏపీఓ లలిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నతంగా ఆలోచించు-వ్యక్తిత్వంతో జీవించు : డాక్టర్ సురేంద్ర

చౌడేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త

ఉన్నతంగా ఆలోచించి వ్యక్తిత్వంతో మనగలినప్పుడే సమాజంలో రాణిస్తారని నరేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సురేంద్ర అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ వివేకానందుని పుస్తకాలు, స్వీట్లు పంచి పెట్టారు. స్థానిక బస్టాండులో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. యువజన నాయకుడు మాదిరాజు ప్రదీప్‌రాజు, పౌండేషన్ అధ్యక్షుడు తులసీరామ్, కోశాధికారి నరేష్‌బాబు, రవీంద్రబాబు, సుబ్రమణ్యం, ఉత్తరాది హరిప్రసాద్, ఎంఎంనాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివ(బుజ్జికొండ), బ్యాంకు రెడ్డెప్ప, మణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

సంక్రాంతికి సంజీవన్న కానుక

సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మండలం కెసిఎన్‌గుంట గ్రామ పంచాయతీ పరిధిలో సంజీవన్న సంక్రాంతి కానుక పేరిట ప్రజలకు కానుకలను గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా అందజేశారు. వైసీపీ నాయకులు జెట్టి వేణుయాదవ్, సర్పంచ్ దేవసేన ఆధ్వర్యంలో పంచాయతీలోని 350 కుటుంబాలకు ఈ కానుకలను అందజేశారు. ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకునేందుకు కెసిఎన్‌గుంట పంచాయతీ పరిధిలో పండుగకు అవసరమైన పప్పుదినుసులు, బట్టలు కానుకల పేరుమీద అందజేయడం సంతోషించదగ్గ పరిణామమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, చిన్ని సత్యనారాయణ, అలవల సురేష్, బి.మోహన్‌రెడ్డి, వంకా దినేష్, వంకా రామాంజనేయులు, మీజూరు రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ కె.రవికుమార్, ఎంపిడిఓ ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు

బాలాయపల్లి, జనవరి 12, ప్రభాతవార్త:

మన్నూరు సర్పంచు, పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై వార్డు సభ్యులకు తెలియకుండా నిధుల స్వాహాకు ప్రయత్నిస్తున్నారని పలువురు వార్డు సభ్యులు ఎంపీడీవో అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ అభివృద్ధిపై వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి చర్చించలేదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి హేమంత్‌కుమార్, సర్పంచు పనులు చేయకుండానే నిధులు స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నా రు. ఇరువురిపై చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు.

మానవసేవే మాధవ సేవ

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద

వెంకటగిరి, జనవరి 12, ప్రభాతవార్త:

మానవసేవే మాధవ సేవ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద తెలిపారు. 12వ వార్డులో అనారోగ్యం తో బాధపడుతున్న పావనికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని దొంతు శారద అందజేశారు. మానవుడికి సేవ చేస్తే దేవుడికి చేసినట్టేనని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పావని మంజుల ఖర్చులకు గాను సహాయాన్ని అందజేశారు. నిరుపేదలు మృతి చెందితే కుటుంబాలను పరామర్శించి అంత్యక్రియల కోసం ఆమె రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ వస్తున్నారు. పేద విద్యార్థులకు కూడా చదువు కోసం సహాయాన్ని చేస్తున్నారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారు కూడా ఆమె ప్రోత్సాహక బహుమతులను ఇచ్చారు. వారు చేస్తున్న సేవలను అభినందిస్తున్నారు.

జీవో నెం. 1 ప్రతులు దగ్ధం

వెంకటగిరి, జనవరి 12, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 1ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ కోరారు. వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద జీవో నెంబరు 1 ప్రతులను ఏఐటీయుసి నాయకులు దగ్ధం చేశారు. జీవో నెంబరు 1 వలన కార్మికుల సభలు, సమావేశాలు నిర్వహించు కోలేకున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలంలో ఉన్న ఈ జీవోను మరలా ప్రభుత్వం బయటికి తీసుకొచ్చినట్లు తెలిపారు. జీవో నెంబరు 1 ఉపసంహరించుకోకపోతే అందరూ ఇబ్బంది పడతారని తెలిపారు.పలు కార్మికులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తిప్రదాత వివేకానంద

- ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట, జనవరి 12 ప్రభాతవార్త

స్వయంకృషి, పట్టుదల, దృఢసంకల్పం మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరం ఉందన్నారు. అనంతరం సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ చింతా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ అందరి హృదయాల్లో వివేకానందుడు చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ నిధుల ఖర్చుపై సోషల్ ఆడిట్ చేయిస్తా

వెంకటగిరి, జనవరి 12, ప్రభాతవార్త:

- రాష్ట్రష కమ్యూనిటీ బోర్డ్ డెవలప్‌వమెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుంచి నిధుల ఖర్చుపై సోషల్ ఆడిట్ చేస్తానని వైసీపీ నియోజకవర్గ మన్వయకర్త, రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ డెవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెంకటగిరి మున్సిపాలిటీలో నిధుల ఖర్చు, ప్రాధాన్యత రంగాలకు చేశారా ఇతర వాటికి ఖర్చు పెట్టారా అనే అంశంపై ఆడిట్ జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంపీలు గురుమూర్తి, శ్రీనివాసులుంరెడ్డి, బీద మస్తాన్‌రావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు నిధులు ఇచ్చారని, వారికి నిధుల ఖర్చు ఏ విధంగా వినియోగించామని తెలియజేస్తామని చెప్పారు. మున్సిపాలిటీలో కౌన్సిలర్‌ల మధ్య ఉన్న విభేదాలను లేకుండా చేసినట్లు తెలిపారు. గతంలో మున్సిపల్ సమావేశాలు జరిగినప్పుడు కౌన్సిలర్లు సమస్యలపై చర్చించకుండా వాదోపవాదాలు చేస్తున్న వారిని బుధవారం జరిగిన మున్సిపల్ సమావేశం ప్రశాంతంగా జరిగిందన్నారు. సమన్వయకర్తగా తాను ఈ సమావేశాన్ని సక్రమంగా నిర్వహించే విధంగా చేసి ప్రజల సమస్యల ను చర్చించి పరిష్కరిం చేం దుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీనిగెలిపించి సీఎం గా జగన్మో హన్‌రెడ్డిని చేస్తామని తెలిపారు. అందరినీ కలుపుకుని నియోజక వర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. సమావేశంలో బాలాయపల్లి ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, నెల్లూరురేజియన్ మాజీ ఆర్టీసీ చైర్మన్ శంకర్‌రెడ్డి, కౌన్సిలర్ వహీదా, నాయకులు బ్రహ్మయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మన్నారుపోలూరులో గడప గడపకు మన ప్రభుత్వం

సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూజగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఒక్కరికీ చేర్చాలన్నదే లక్ష్యంగా పెట్టుకొని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మన్నారుపోలూరు గ్రామానికి వచ్చిన ఆయనకు అక్కడి వైసీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు కళత్తూరు శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కృష్ణ బలిజసంఘం డైరెక్టర్‌తుపాకులప్రసాద్,మాజీచెంగాళమ్మ ట్రస్ట్‌బోర్డు సభ్యులు గోగుల తిరుపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త.. ఎస్ఐ

కోట, జనవరి 12 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు, ఉద్యోగులు సొంత గ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని కోట ఎస్ఐ పుల్లారావు సూచించారు. ఆయన గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు ఊళ్లకు వెళ్లేటప్పుడు పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఇంట్లో బంగారు,

ఇటు అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు - అటు పండగ రద్దీ

ట్రాఫిక్‌తో సతమతం: గంటల కొద్దీ నిరీక్షణ

శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.ఓ వైపు పండగ రద్దీ చోటు చేసుకోగా మరో వైపు నాలుగుమాడావీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులతో జనం ఎటు వెళ్ళాలో తెలియక తికమక పడుతున్నారు. గురువారం మధ్యా హ్నం నుంచి అనూహ్యంగా గ్రామాల నుంచి వచ్చే ప్రజల సంఖ్య పెరిగింది. గతంలో రద్దీ సమయాల్లో ట్రాక్టర్లను పట్టణంలో అనుమతించే వారు కాదు.కానీ నేడు విచ్చల విడిగా ఇసుక ట్రాక్టర్లు పగటి సమయాల్లో రద్దీ సమయాల్లో తిరుగుతున్నాయి. దీనికి తోడు ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఆటోల సంచారంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది.

నెహ్రూవీధిలో మాల్‌తో ట్రాఫిక్ తిప్పలు

శ్రీకాళహస్తిపట్టణంలోసాధారణంగానేనెహ్రూవీధిరద్దీగా ఉంటుంది, ఇక్కడ ఎరువుల దుకాణాలు, బట్టల షాపులు,చెప్పుల దుకాణాలు, డాక్టర్లు ఇలా వ్యాపార కేంద్రాలుగా ఉన్నాయి. ప్రస్తుతం ఓ షాప్‌మాల్ వెలసింది. కొనుగోలు దారులకు ఒకటి కొంటే ఒకటి ఉచితం అనే ప్రకటనతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు కడలితరంగాల్లా కదలి వచ్చారు. దాంతో ఇక్కడ ఇసుకేస్తే రాలనంత రద్దీ. ఇక్కడ అసలే చిన్న రోడ్లు ఓ సైడ్ పార్కింగ్‌తో ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేయటంతో రోడ్డుకడ్డంగా మారింది. దీనికి తోడు ఆటోల సంచారం, ట్రాక్టర్ల రాకతో పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. ఇక సాయంత్రం పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించలేని స్థితితో వన్‌వేనుఅమలు చేయాలని నిర్ణయించారు. ఒక వైపు వాహనాలనే అనుమతించారు. పెండ్లిమండపం వద్ద నుంచి వాహనాలను నగరి వీధిలోనుంచి మళ్లించారు.,అయితే ఇక్కడ అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు ఇటు అటు రోడ్డుపై తవ్వా సారు. దాంతో ఇక్కడి వ్యాపారాలకు వచ్చే వారి వాహనాల పార్కింగ్ రోడ్డుకడ్డంగా మారింది. పోలీసులు ఈ మార్గం గుండా ట్రాఫిక్‌ను మళ్ళించటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా నెహ్రూవీధి, నగరి వీధుల్లోపరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఎటు వెళ్ళాలో తెలియని స్థితిలో గంటల కొద్ది సతమ తమయ్యారు.

కోడిపందాలు ఆడితే కఠిన శిక్ష : సిఐ

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలో 46 పంచాయతీలున్నాయని గ్రామాల్లో ప్రజలు కోడిపందాలపై మొగ్గు చూపుతారని అలా చేయటం నేరమని దొరికితే కఠిన శిక్షలు తప్పవని రూరల్ సిఐ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని పడమటి గ్రామాల్లో విచ్చల విడిగా కోడి పందాలు జరిగేవని, అలాగే నాటుసారా కాచే వారని, జూదం విచ్చల విడిగా సాగేటట్లు గతంలో రికార్డుల్లో ఉందన్నారు. ఆ గ్రామాలపై దృష్టి పెట్టామన్నారు. నిత్యం తమ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే సహించేది లేదని సిఐ హెచ్చరించారు.

యువతకు ఆదర్శం స్వామివివేకానంద

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త

స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవం సందర్భంగా స్థానిక పానగల్‌లో ఉన్న ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వివేకానందుని నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకుని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. డిఎస్పీ విశ్వనాథ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే భావానికి ఆచరణ తోడైతే స్వామిజీ నమ్మిన ఆదర్శం సఫలం అవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు శంకర గురూజీ మాట్లాడిన స్వామి వివేకానంద చికాగో మహాసభ ఉపన్యాసం మిక్కిలి ఆకట్టుకుందన్నారు. ఈసందర్భంగా వివిధ వృత్తులకు సంబందించిన వారిని దుశ్శాలువతో సత్కరించి మెమెంటో అందించి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్ప, శంకర్‌గురూజీ, అంజూరుబాలసుబ్రమణ్యం, సూర్య ప్రకాష్, సురేష్, వీరాస్వామి, శ్రీనివాస్, కోటేశ్వరి, మంగిరెడ్డి, బత్తినయ్య, శివ,చిలకారంగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త

తల్లిదండ్రులుజన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని విశ్రాంత ప్రధానోపాధ్యా యులు, ఆధ్యాత్మిక వేత్త పోలస్వామిస్వర్ణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని యువత రం సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్కు పక్కన ఉన్న నిరాశ్రయుల వసతిగృహంలో స్వామివివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఆధ్యాత్మిక వేత్త పోలస్వామిస్వర్ణమూర్తి మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేసే దాతలను అభినందించారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులు రమేష్‌చంద్ర మోహన్‌రెడ్డి, వైద్యసిబ్బంది, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది, యువతరం సేవాసమితి సభ్యులు, ఎల్ఐసి ఉద్యోగులు, కజారియా కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు

ఎంజిఎంలో ఘనంగా భోగి సంబరాలు

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త

పండుగలు మన తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని వాటిని చిన్నారులకు తెలియజేయడం కోసమే పాఠశాలల్లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే అద్వితీయమైన పండుగలే మన తెలుగువారి తొలిపండుగ భోగి, సంక్రాంతి, కనుమ ఎంజిఎం పాఠశాల డైరెక్టర్ గుడ్లూరుమయూర్ అన్నారు. చిన్నారులు సంప్రదాయ దస్తులతో కార్యక్రమాలకు హాజరుకావడంతో సందడి నెలకొంది. కార్యక్రమంలో హెచ్ఎం విఎస్.రత్నం, పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం వివేకానందుని జీవితం

వడమాలపేట, జనవరి 12 ప్రభాతవార్త:

వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎస్వీ పురం గ్రామంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి యువజన ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు మాట్లాడుతూ దేశ ప్రతిష్టను విశ్వ వ్యాప్తంగా చేసిన చైతన్యమూర్తి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని యువతకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. కార్యక్రమంలో నాధముని, శ్రీనివాసులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అబ్బాబట్ల పల్లిలో ముగ్గుల పోటీలు

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం అబ్బాబట్ల పల్లి గిరిజన కాలనీలో గురువారం యువనేస్తం సారధ్యంలో ముగ్గులపోటీలను నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజర య్యారు. యువనేస్తం మునిశేఖర్ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసరాల్లో యువనేస్తం సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. గిరిజనులకు ప్రభుత్వాలు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నా వాటిని కొంద రు దళారులు అనుభవిస్తున్నారని వారి ఆర్థికకంగా సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నది తన ఆకాంక్ష అని వివరించారు. ఆరోగ్యపరంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గిరిజన కాలనీల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామంటూ ప్రకటించారు.అనంతరం విజేతలకు సిసాయి సుబ్రమణ్యం బహుమతులు అందించారు.న్యాయవాది తిరుమలరెడ్డి,నళిని కుమారి,సుబ్రమణ్యం, యువ నేస్తం కన్వీనర్ హనుమంత్ నాయక్, వినోద్ తిరుపాల్, నాగమణి,అరుణ,ముత్యాలమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాగుతున్న గోదాదేవి అమ్మవారి ఉత్సవాలు

నారాయణవనం, జనవరి 12 ప్రభాతవార్త :

నారాయణవనంలో ప్రసిద్ధి చెందిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయంలో వెలసిన ఆండాల్ (గోదాదేవి)అమ్మవారి ఉత్స వాలు గత ఆరురోజులుగా ఘనంగా సాగుతున్నది. గురువారం ఉదయం అమ్మవారి ఆలయంలో శుద్ధి, నిత్యపూజాకార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అమ్మవారిని తిరుప్పావై ప్రవచనంతో మేల్కొల్పారు. అనంతరం అభిషేకం చేసిన తర్వాత పుష్పాలతో సుమనోరంగా అలంకరించారు. గురువారంతో ముగుస్తుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు.

మండల పరిషత్ నిధులతో మెరుగైన రోడ్లు

చెవిరెడ్డి ఆదేశాలతో ఎంపిపి అనుమతులు

చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:

స్థానిక బిడి కాలనీ, వికలాంగుల కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణానికి ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మండల పరిషత్ నిధుల మంజూరుకు ఆదేశించారు. కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణ కొరకు జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపారామమూర్తి, ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, ఉప సర్పంచ్ నగరి చంద్రశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు కె.రేఖ హరి, శివ ఉమ్మడిగా ఎంపిపి మావిళిరెడ్డి హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఏ మండల పరిషత్ నిధుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా సిసి రోడ్లు నిర్మించాలన్నారు. ఈ క్రమంలో బిడి కాలనీ, వికలాంగుల కాలనీలలో సిసి రోడ్లు నిర్మాణానికి రూ.10 లక్షలు మండల పరిషత్ నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎంపిపికి స్వయంగా తెలియజేశారు. దీంతో ఎంపిపి రోడ్డు నిర్మాణ పనులకు అవసరమైన చర్యలు పూర్తి చేయడంతో ఎంపిటిసి బుల్లెట్‌చంద్రమౌళిరెడ్డిగత మూడు రోజులుగా సిసి రోడ్డు నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి

రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 12 ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని 10,563 కుటుంబాలకు ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంతో పండుగ జరుపుకోవడానికి తమవంతు సాయంగా చిరుకానుకలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏ.వి.బ్రహ్మానంద రెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, ఎంపిటిసిలు మంజుల సిద్దారెడ్డి, ఎద్దల రాజేష్, డివిజినల్ కన్వీనర్ వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉద్యోగావకాశాలు

రేణిగుంట, జనవరి 12 ప్రభాతవార్త:

రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీల్లో పని చేయుటకు మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఎంఆర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి నుంచి ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హులన్నారు. నెలకు రూ.13000 జీతం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ ఉద్యోగాలు కేవలం మహిళలకు మాత్రమేనని ఎంపికైన వారికి హాస్టల్, క్యాంటిన్ వసతి ఉంటుందన్నారు. వయోపరిమితి 19 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల లోపు ఉండాలన్నారు.

యువతకు ఆదర్శం వివేకానందుడు - ఆషా రాజు

రేణిగుంట, జనవరి 12 ప్రభాతవార్త:

యువత స్వామి వివేకానందను ఆరద్శంగా తీసుకోవాలని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆషా కార్యాలయంలో గురువారం ఆయన చిత్రఎ టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తుల్లో స్వామి వివేకానంద ప్రముఖులు అన్నారు. నివాళులర్పించిన వారిలో సంస్థ సలహాదారు అమ్ములురాజు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఐజయ్య తదితరులు ఉన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

పుత్తూరురూరల్, జనవరి 12 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూలు,స్వామి వివేకానంద పాఠశాలలో, స్వామి వివేకానంద 161వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డి.సదాశివం వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. దేశ విదేశాల్లో స్వామి వివేకానంద చేసిన ప్రసంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో పేట బాలకృష్ణారెడ్డి, వివిధ విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వం స్కూల్‌లో టూరిజం క్లబ్ ఏర్పాటుకు శ్రీకారం

తిరుపతి (విద్య), జనవరి 12, ప్రభాతవార్త

యువ టూరిజం క్లబ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలను క్లబ్ లాగా ఏర్పాటు చేసి పిల్లలకు టూరిజం యొక్క ఆవశ్యక తతో పాటు ప్రాము ఖ్యతను తెలియపరచడం కొరకు, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జీవకోనలోని విశ్వం హైస్కూల్‌లో ఘనంగా టూరిజం క్లబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ్‌రెడ్డి, టూరిజం హబ్ తిరుపతి రీజనల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్, తిరుపతి టూరిజం శాఖ డిప్యూటీ మేనేజర్ పుష్ప రాజేష్,విశ్వం స్కూల్‌ప్రధానోపాధ్యాయులు పిసి సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త

యువతస్వామివివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర వినియోగదారుల హక్కుల కమిషన్ ప్రధాన కార్యదర్శి కె.భరత్‌రెడ్డి అన్నారు. గురువారం స్వామివివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని బసవ య్యపాళెం ప్రాథమిక పాఠశాలలో స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేతివ్రాత(కాఫీరైటింగ్) పుస్తకాలను ప్రధానోపా ధ్యాయులు సుమలత మరియు ఉపాధ్యాయురాలు మొబీనా ఆధ్వర్యంలో అందించారు. ఈసందర్భంగా భరత్‌రెడ్డిమాట్లాడుతూనేటిపోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు పోటీతత్వాన్ని అలవరచుకోవాలని తల్లిదండ్రుల ఆశయాన్ని నేరవేర్చే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామివివేకానంద దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులో యోగా, వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసాల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి ఆయనకు ఉందన్నారు. అనంతరం రోజుకోకొత్తమెనూతో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుంద న్నారు. అనంతరం 34మంది విద్యార్థులకు కాపీరైటింగ్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో సిఆర్పీ మునికృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దకనపర్తిలో ఇరువర్గాల మధ్య వివాదం..కేసు నమోదు

తొట్టంబేడు, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకనపర్తి గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణకు సంబందించి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన భాస్కరయ్య, ధనలక్ష్మి, తమ్ముడు వెంకటేష్‌లు తమ ఇంటి స్థలం ముందు పెన్సింగ్ వేస్తుండగా పక్కనే ఉన్న సుబ్రమణ్యం,కుమారుడు శివయ్యలు పెన్సింగ్ వేసుకునేముందు హద్దులు ప్రకారం వేసుకోవాలని కోరగా దీంతో భాస్కరయ్య ధనలక్ష్మి, వెంకటేష్‌లు సుబ్రమణ్యం, కుమారుడు శివయ్యలపై దాడిచేసినట్లు సమాచారం. దీంతో ఇరువర్గాలపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

తిరుపతి డివిజన్

పండగలలో ముఖ్యమైన పండగ సంక్రాతి

- ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలో కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, జనవరి12 ప్రభాతవార్త:

పండగలలో ముఖ్యమైన పండగ సంక్రాంతి అని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలలో కలెక్టర్, డిఆర్వో శ్రీనివాసరావుతో కలిసి పాల్గొని, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సాంప్రదాయాలతో కూడిన పండగ సంక్రాంతి అని, పల్లెలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారని, రైతులకు ముఖ్యమైనదిగా చెప్పారు. పాడి పంటలతో పశుసంపదతో రైతులు ఎంతో సంతోషంగా జరుపుకుంటారని తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండగలను ఇంటిల్లిపాది జరుపుకుంటారని తెలిపారు. డిఆర్వో శ్రీనివాసరావు పండగ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలానాధికారి జయరాములు, డి.టి. విజయభాస్కర్, కిరణ్మయి, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి వీరరాఘవుల స్వామి బ్రహ్మోత్సవాలు ఆరంభం

నారాయణవనం, జనవరి 12 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని పట్టుశాలీవీధిలో వెలసిన కనకవల్లీ వేదవల్లీ సమేత వీరరాఘవులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19వతేది నుంచి 22వతేది వరకు జరుగుతుందని కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుంచి నాలుగురోజుల పాటు నిర్వహించడం కోసం ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. 19వతేది గురువారం సాయంత్రం 6 గంటలకు గణపతిపూజ, 20వతేది శుక్రవారం ఉదయం కలశపూజ, సాయంత్రం 5గంటలకు కళ్యాణోత్సవం, రాత్రి తిరువీధి ఉత్సవం, 21వతేది శనివారం మధ్యాహ్నం 12గంటలకు దీపారాధన, రాత్రి 8గంటలకు గరుడసేవ, 22వతేది ఆదివారం ఉదయం 8గంటలకు హనుమంతువాహనం, సాయంత్రం 4గంటలకు చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తుందన్నారు. ఈ ఉత్సవాలను నాలుగురోజుల పాటు పట్టుశాలీ వంశస్తులు చేసుకోవడం ఆనవాయితీ వస్తున్నది.

బిఎస్పీ గోడపత్రిక విడుదల

నారాయణవనం, జనవరి 12 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం ఆర్‌కె పెట్రోల్ బంక్ వద్ద సత్యవేడు నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జీ కె.ధనంజయులు ఆధ్వర్యంలో బిఎస్పీ చైతన్యయాత్ర గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే బహుజన చైతన్యయాత్రను విజయవంతం చేయాలని ప్రజలను, యవకులను ఆయన కోరారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నారాయణవనం, జనవరి 12 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనంలో స్వామి వివేకానందస్వామి 160వ జయంతి ఉత్సవాన్ని గురువారం ఉదయం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సనాతన ధర్మం గురించి ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయులు స్వామి వివేకానంద అన్నారు.

14న శాప్ లీగ్ పుట్‌బాల్ క్రీడా పోటీలు

తిరుపతి (క్రీడ), జనవరి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో శాప్ లీగ్ పుట్‌బాల్ క్రీడా పోటీలు ఈ నెల 14వ తేది ఓపన్ కేటగిరిలో ఎస్వి యూనివర్సిటీ స్టేడియంలో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణఅధికారిడా. మురళీకృష్ణ తెలిపారు. జిల్లా స్థాయిలో జరుగే ఈ పోటీలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు18,19వతేదీలలోనంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

తిరుపతి (క్రీడ), జనవరి 12, ప్రభాతవార్త

శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సెట్విన్ కార్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మురళికృష్ణ మాట్లాడుతూ వివేకానంద జన్మ దినం పురస్కరించుకుని ప్రసంగాలు, యువజన సమావేశాలు, సెమినార్లు, వకృత్వము వ్యాసరచన, సంగీతం, క్రీడలలో పోటీలు నిర్వహిస్తూ యువతలో దాగి వున్న ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన యువతీ, యువకులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్‌లు అందజేసారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ స్వామి శుక్రతానంద, సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్, సెట్విన్ సిబ్బంది, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా శిక్షకులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేసారు.

పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

పుత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త :

సేవా ధృక్పథం కలిగిన ఔత్సాహికుల నుంచి పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు ఎస్.సి.రాఘవేంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు, న్యాయవాదులు, అంగన్‌వాడి సహాయకులు, సామాజిక కార్యకర్తలు, కార్మిక సంఘాల సభ్యులు, కాలేజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అర్హులని, వీరి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా వుండాలని, క్రిమినల్ కేసులు వుండకూడదని స్పష్టం చేశారు. ఈ నెల 17వ తేదీ లోపల కోర్టు నిర్ణయించిన నమూనాలో అధ్యక్షులు, మండల న్యాయసేవాధికార సంస్థ, పుత్తూరు చిరునామాకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

లోకేష్ యువగళం

పాదయాత్ర విజయవంతం కావాలి :కార్పొరేటర్ మునికృష్ణ

తిరుపతి,జనవరి 12ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, 2024 ఎన్నికల నాటికి దిశానిర్ధేశం చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించే ప్రక్రియలో యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ కోరారు. ఈ మేరకు 44వ డివిజన్‌లో గురువారం ఇంటింటికి వెళ్ళి వేంకటేశ్వరస్వామి క్యాలండర్ పంపిణీ చేసి, లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని, శ్రీవారి ఆశీర్వాదం ఉండా

1,785 పరిశ్రమలతో 7,635 మందికి ఉపాధి

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు వేగవంతం - కలెక్టర్ హరినారాయణన్

పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త:
జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి 130.39 కోట్ల రూపాయల పెట్టుబడులతో 1,785 చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7,635 మందికి ఉపాధి కల్పించనున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలోని సమావేశహాలులో గురువారం డిస్ట్రిక్ ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెంపుకు జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎపిఐఐసి కృషి చేయాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు దిశగా పయనించేలా అధికారులు కలిసి పని చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా డిసెంబర్ 7 నుండి ఇప్పటి వరకు 68 దరఖాస్తులు అందగా ఇందులో 36 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, 32 దరఖాస్తులు పరిశీలనలో వున్నాయన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రొగ్రాం - 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎపి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డులకు కేటాయించి 284 యూనిట్ల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే విజయవాడలో జరిగే 2023 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు సంబంధించి పోస్టర్‌ను ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం చంద్రశేఖర్, ఎపిఐఐసి జెడ్ఎం సోని, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిడి రామకృష్ణారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ ఇ నరేంద్ర, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, ఎల్‌డిఎం శేషగిరిరావు, డిపిఓ లక్ష్మీ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజ్యలక్ష్మీ, ట్రాన్స్‌కో ఇఇ పద్మనాభం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ చిత్తూరు కార్యదర్శి గోవర్ధన్‌బాబి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు
ఘనస్వాగతం

రేణిగుంట, జనవరి 12 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌లకు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం రాత్రి ఘన స్వాగతం లభించింది. పెద్ద సంఖ్యలో టీడీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు విమానాశ్రయం చేరుకుని వారికి స్వాగతం పలికారు. చంద్రబాబు, లోకేష్‌లు అందరిని పలకరించారు. తమ సొంత ఊరు చంద్రగిరి మండలం నారావారిపల్లెలో సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి ఇండిగో విమానంలో రేణిగుంటకు చేరుకున్నారు. విమానాశ్రయంలో వీరికి తెలుగుదేశం పార్టీ నేతలు అమర్‌నాథ్‌రెడ్డి, పులివర్తి నాని, రవి, నరసింహయాదవ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, రెడ్డివారి గురవారెడి, శ్రీధర్‌వర్మ, సుగుణమ్మ, శంకర్‌యాదవ్, దొరబాబు, గాలి భానుప్రకాష్, విజయకుమార్, రేణిగుంట మండల పార్టీ టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, చిన్నారెడ్డి, టీడీపీ సీనియర్ నేతలు మునస్వామినాయుడు, ఉదయకుమార్‌రెడ్డి, నాధమునిరెడ్డి, నగరి మునెయ్య, కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం వీరు అందరికి అభివాదం చేసుకుంటూ రోడ్డు మార్గంలో నారావారిపల్లెకి బయలుదేరి వెళ్లారు.

ప్రభుత్వ ఉద్యోగులకు
ముఖ హాజరు నమోదు తప్పనిసరి : కలెక్టర్

తిరుపతిరూరల్, జనవరి12 ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరములో జిల్లా కలెక్టర్ ముఖ ఆధారిత హాజరు నిర్వాహణపై ఎన్.ఐ.సి, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు జనవరి 01 నుండి సిబ్బంది ఈనెల 16 నుండి ప్రారంభించాలని ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎ.పి.ఎఫ్.ఆర్.ఎస్. యాప్ డౌన్‌లోడ్ విధానంలో ఇబ్బందులు తలెత్తితే ఎన్.ఐ.సి. అధికారులను (7013364471) సంప్రదించాలని సూచించారు. డి.డి.ఓ.గా ఉన్న అధికారులు తమ సిబ్బంది పనిచేసే ప్రదేశాల జియోగ్రాఫికల్ (అక్షాంశ, రేఖాంశాల) లోకేషన్ అసైన్ చేయాల్సి ఉంటుందన్నారు. ముఖ నమోదు పక్రియ పూర్తిస్థాయిలో ఈనెల 16 నుండి అమలు చేయాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్వో శ్రీనివాసరావు, డి.డి.ఓలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు..
స్టాంప్‌వెండర్లకు నోటీసులు

కుప్పంరూరల్, జనవరి 12 ప్రభాతవార్త
రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఐజి శ్రీశంఖబ్రత భాగ్చి ఆదేశాలతో గురువారం తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వర్‌రెడ్డి ఆదేశాలతో కుప్పం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ పలు రికార్డులు పరిశీలించారు. అలాగే స్థానికంగా స్టాంప్‌వెండర్లుగా ఉన్న నెపోలియన్, సోమసుందరం, రాజేష్ అనే వ్యక్తులు 50రూపాయల బాండ్ పేపర్లను 100రూ.లకు విక్రయించడంతో వారికి విజిలెన్స్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎవరైనా అధిక ధరలకు బాండ్ పేపర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవలే కుప్పంలో అధిక ధరలకు స్టాంప్ పేపర్ల విక్రయాలు అనే కథనం 'వార్త'లో వెలువడిన విషయం విదితమే. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు విజయ్‌కుమార్ బృందం పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రేమతో ఆదరించండి
కేంద్ర మంత్రి రామ్‌దాస్ అతవాలే

రామచంద్రాపురం, జనవరి 12 ప్రభాతవార్త:
దివ్యాంగులను ప్రేమతో ఆధరించాలని కేంద్ర మంత్రి రామ్‌దాస్ అతవాలే అన్నారు. గురువారం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జైపూర్ కృత్రిమ పాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపూర్ ఫూట్, యుఎన్ఏ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ సంయుక్తంగా 160 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగులను మానవత్వంతో ఆధరించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

శివయ్యను దర్శించుకున్న సినీనటుడు కార్తీకేయ

శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం ప్రముఖ యువ సినీనటుడు కార్తీకేయ కుటుం బ సభ్యులతో విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలి కారు. స్వామి అమ్మవార్ల ఆల యంలో పూజలు చేయిం చుకున్న వారు స్వామి అమ్మ వార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. కార్తీకేయ ఆర్ఎక్స్100, రాజా విక్రమార్కు, 90ఎంఎల్, వలిమై, గుణ369, చావుకబురుచల్లగా తదితర చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యారు. స్వామిఅమ్మవార్ల దర్శనం అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కార్తీకేయ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్శనం ఓ తీయని అనుభూతి కల్గించిందన్నారు. ఇక్కడి పూజా విధానాలు ఎంతో సంతృప్తి నిచ్చాయని అంతేకాక ఇక్కడి ఆలయ నిర్మాణం అద్భుతమని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.ఏర్పాట్లను ధర్మకర్తల మండలి సభ్యుడు సాధన మునస్వామి పర్యవేక్షించారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆయనకు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని అందించి వేదపండితులు ఆశీర్వచనాన్ని అందించారు.

సూర్యజయంతి(రథసప్తమి)వేడుకలపై సమీక్ష

తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:
28వతేదీ సూర్యజయంతి సందర్భంగా రథసప్తమి పర్వదినం వేడుకలు నిర్వహణపై గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడిఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. ఒకేరోజు సప్తవాహనాలపై ఏడుకొండలదేవుడు ఊరేగనుండటం, ఉదయం తొలివాహనంగా సూర్యప్రభవాహనం, రాత్రి చివరగా చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి .భక్తులకు సదుపాయాలు, సౌకర్యాలు ఏర్పాట్లపై ఇఒ సమీక్షించారు.

ఎఎంసి చైర్మన్‌కు ఘన సన్మానం

ప్రమాణస్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక తదితరులు

నాయుడుపేట, జనవరి 12 ప్రభాతవార్త
నాయుడుపేట ఎఎంసి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డిని గురువారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై అభినందించారు. పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తున్న తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డికి ఎఎంసి చైర్మన్‌గా పదవి లభించడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందరినీ కలుపుకొని వెళ్లే జనార్దన్‌రెడ్డికి భవిష్యత్‌లో మరెన్నో పదవులు వరించాలని వారు ఆకాంక్షించారు. ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపికతో పాటు నాయకులు కటకం జయరామయ్య, కౌన్సిలర్లు దారా రవి, అశోక్, నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, భాను, శివ, మల్లికార్జునరెడ్డి, అనిల్‌రెడ్డి, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో సెవెన్ స్టార్ సాధిస్తాం
కమిషనర్ అనుపమ అంజలి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, జనవరి 12, ప్రభాతవార్త
తిరుపతి నగర ప్రజల సహకారంతో నగర పాలక సంస్థ సిబ్బంది కృషితో స్వచ్ఛ సర్వేక్షన్ విషయంలో సెవెన్ స్టార్ ర్యాంకింగ్ సాధిస్తామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం కమిషనర్ అనుపమ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మరో నెల రోజుల పాటు జరిగే స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తిరుపతి నగర పాలక సంస్థ ప్రజలను చైతన్యం చేయడంతో పాటు సిబ్బంది కృషితో క్లీన్ సిటీగా సిద్ధం చేయడం ద్వారా ఈ సంవత్సరం నుండి సెవన్ స్టార్ ర్యాంకింగును ప్రవేశ పెట్టిన కేంద్రం నిబంధనలు చేరుకుని ర్యాంకింగును సాధించడం జరుగుతుందని కమిషనర్ అనుపమ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతిని క్లీన్ సిటీగా వుంచుకునేందుకు సహకరించాలని, మీ ఇండ్ల వద్దకే వస్తున్న శానిటరీ సిబ్బందికి తడి పొడి చెత్తలను విడి విడిగా అందించాలని, కాలువల్లో వ్యర్థ పదార్థాలను, ప్లాస్టిక్ బాటిల్స్‌ను వేయకుండా మునిసిపల్ సిబ్బందికి అందించేలా సహకారం ఇవ్వాలని కోరారు. సిబ్బంది సంక్షేమం గురించి వివరిస్తూ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్క శానిటేషన్ సిబ్బంది, డ్రైవర్లకు 3 వేలు విలువ చేసే కిట్లు కల్గిన యూనిఫాం, చీరలు, కొబ్బరినూనె, సోపులు, చెప్పులు అందించడం జరిగిందన్నారు. ఈ నెల 18వ తేది మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధిలో భాగంగా అంకురా హాస్పిటల్ రోడ్డును అదే విధంగా 5 ఎంఎల్ మురికి నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డా. శిరీష, కార్పొరేటర్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అదే రోజు జరిగే మేయర్ అధ్యక్షతన జరిగే కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు సమక్షంలో తిరుపతి అభివృద్ధికి చేయాల్సిన పనులను ఆమోదించడం జరుగుతుందని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు.

రామాపురం రిజర్వాయర్‌లో కైలాసనాథుడు

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త
ధార్మిక కేంద్రంగా విరాల జిల్లుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా ఉన్న కైలాసగిరి ప్రదక్షిణ పరిసరాల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు టూరిజం అభివృద్ధి చేందేవిధంగా తీర్చి దిద్దుతున్నారు.ఓ వైపు శ్రీకాళహస్తీశ్వరాలయం గిరిప్రదక్షిణ 21 కిలో మీటర్ల దూరంలో గల ఆలయాలను, మండపాలను జీర్ణోద్ధారణ గావిస్తున్నారు. రూ.18కోట్లతో సిమెంటు రోడ్లు, పక్కనే పర్యావరణ పరిరక్షణకు చక్కటి చెట్లను నాటటంలో శాసనసభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి కృషి చేస్తున్నారు.ఈ నేపధ్యంలో గిరిప్రదక్షిణలో ప్రత్యేకాకర్షణగా 'తిరుపతికి మంచినీటిని సరఫరా చేసే రామాపురం రిజర్వాయర్' ఉంది. ఇదో పర్యాటక కేంద్రంగా మారుతుంది.ఎప్పుడూ నిండుకుండలా నీటితో కళ కళ లాడే రిజర్వాయర్‌లో శ్రీకాళహస్తికి చెందిన మాతయ్య అనే వైకాపా మద్దతుదారుడు ప్రత్యేకాకర్షణగా 'శివయ్య విగ్రహాన్ని' ఏర్పాటు చేస్తున్నారు. చూపరులను ఇట్టే ఆకట్టుకునే రీతిలో మౌన ముద్రలో శివుని రూపకల్పన చేసారు. ఆయన తలపైనుంచి గంగమ్మ దూకేటట్లు తీర్చి దిద్దుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గిరిప్రదక్షిణకు ఈ విగ్రహం ఎంతో ఆకర్షణీయంగా ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు...పెన్సన్‌దారులకు
ఇకెవైసి నమోదు పక్రియ : జిల్లా ఖజానా అధికారి లక్ష్మీకర్‌రెడ్డి

తిరుపతిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త:
ప్రభుత్వ జీవో 7 ఉత్తర్వులు మేరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సిఎఫ్ఎంఎస్ ఐ.డి. ద్వారా ఇకెవైసి చేసి ఆథార్ లింక్, ఫోన్ నెంబర్‌తో అన్‌లైన్ నందు అప్‌డేట్ చేసి, సంబంధిత డిడిఓలు బయోమెట్రిక్ ద్వారా ఉద్యోగుల యొక్క ఇ-కెవైసి అప్టేట్ చేయాలని జిల్లా ఖజానాధికారి లక్ష్మీకర్‌రెడ్డి తెలిపారు. ఖజానా పరిధిలోని పెన్సన్‌దారులందరూ వారి సిఎఫ్ఎంఎస్ ఐడి నెంబర్ ద్వారా ఆథార్ లింక్‌తో చేయబడిన ఫోన్ నెంబర్ ద్వారా ఇ-కెవైసిని సంబంధిత ట్రెజరరీ అధికారి పరిశీలించి అఫ్‌డెట్ చేయాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం ఉద్యోగులు, పెన్సన్‌దారులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

విజిలెన్స్ అధికారులచే 9.8 టన్నుల బియ్యం సీజ్
- ఒక మినీలారీ.. రెండు బొలిరో వాహనాలు స్వాధీనం

కుప్పం, జనవరి 12 ప్రభాతవార్త
తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా భారీగా రేషన్ బియ్యంను విజిలెన్స్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. వి.కోటలో బొలిరో వాహనంలో తరలిస్తున్న 3.3టన్నుల బియ్యంను సీజ్ చేశారు. అలాగే బైరెడ్డిపల్లిలో బొలిరో వాహనంతో పాటు 2.7టన్నుల బియ్యం, తిరుపతి జిల్లా సూళ్లూరు పేట వద్ద మినీ లారీలో తరలిస్తున్న 3.8టన్నుల బియ్యంను పట్టుకుని సంబంధిత పోలీస్‌స్టేషన్లలో అప్పగించారు. ఈదాడుల్లో విజిలెన్స్ అధికారులు వెంకటరవి, విజయ్‌కుమార్, ఆర్‌కె నాయక్, సత్యరాజ్, రామచంద్ర, జయరాం, మురళి తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో వ్యక్తిగత కాటేజీల నిర్మాణానికి స్థల పరిశీలన

వ్యక్తిగత కాటేజీల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే బాబు, ఆలయ చైర్మన్, ఈఓలు

కాణిపాకం, జనవరి 12 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం వ్యక్తిగత కాటేజీల నిర్మాణానికి గురువారం స్థలపరిశీలన చేశారు. సుదూర ప్రాంతాల నుండి కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులకు ప్రస్తుతం దేవస్థానం గణేష్ సదన్ (100 గదుల సత్రం), వినాయకసదన్ వసతి గృహాలు అందుబాటులో వున్నాయి. అయితే దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం దేవస్థానం వద్ద వ్యక్తిగత కాటేజీలను దాతల సహకారంతో నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ఈమేరకు కాటేజీల నిర్మాణానికి పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులతో కలసి స్థలాన్ని పరిశీలించారు.ఈఓ క్వార్టర్స్ వెనువైపున వున్న ఖాళీ స్థలంలో కాటేజీలు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించారు.ఇందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈలు శివాంజనేయులు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో దట్టమైన పొగమంచు
పెరిగిన చలి తీవ్రత -రోగాల బారిన పడుతున్న చిన్నపిల్లలు

నారాయణవనం, జనవరి 12 ప్రభాతవార్త :
గత వారం రోజులుగా కురుస్తున్న పొగమంచుతో పాటు చలి తీవ్రత అధికమయ్యింది. దీంతో ప్రజలతో పాటు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారం రోజులుగా చలి తీవ్రత అధికంగా వున్నప్పటికి నాలుగు రోజులుగా దట్టమైనా పొగమంచు కురవడంతో జాతీయ రహదారిపై వాహనరాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. ఉదయం 9గంటల వరకు కూడా మంచు తగ్గడ ం లేదు. జాతీయ రహదారిపై ముందు వెళ్లే వాహనాలు కనిపించకపోవడంతో డ్రైవర్లు వాహనాలను రోడ్డు పక్కన ఆపేస్తున్నారు. మంచు తగ్గిన తర్వాత వాహనాలను తీసుకెళుతున్నారు. ఒక్కసారిగా పొగమంచు అధికమవడంతో చిన్నపిల్లలు రోగాలబారిన పడుతున్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...ఉల్లంఘిస్తే చర్యలు

ఉపాధిహామీ కూలీల సంఖ్య మరింత పెరగాలి
అన్నిశాఖల సమన్వయంతో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి - కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త:
బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని....ఉల్లంఘించినవారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి హెచ్చరించారు. జిల్లాలో 10 నుండి 19 సంవత్సరాల బాలికలు, గర్భిణీ స్త్రీలు అనీమియాబారినపడకుండా చూడాలని, పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం మెరుగుపడే విధంగా చర్యలు చేపట్టాలని, బడి బయట పిల్లలను బడిలో చేర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యకార్యధర్శి జవహర్‌రెడ్డి విద్య, వైద్యం, పంచాయతీరాజ్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించగా, తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని, పునాది స్థాయి నుండి స్టేజీలవారీగా పురోగతి ఉండాలని సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించి, సరైన పౌష్టిక ఆహారం అందించాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలన్నారు. బాలింతలకు, చిన్న పిల్లలు బరువు తక్కువకలవారిని చురుకుదనం ఎదుగుదల లోపం తగ్గించటానికి అంగన్‌వాడీల ద్వారా సరైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. మనబడి నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని డ్వామా అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయం స్థాయి వరకు సమన్వయంతో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకునేలా అన్నిశాఖలు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శంకర్‌నారాయణ, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి విజయకుమార్, డిఎల్‌డిఓ సుశీలాదేవి, డిఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, సిపిఓ అశోక్‌కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.